ప్రజాశక్తి

శనివారం 27 జనవరి 2024

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

పేదరిక నిర్మూలనకు సహకరించాలి

◆ గణతంత్ర వేడుకల్లో విశాఖ, అనకాపల్లి జిల్లా కలెక్టర్లు మల్లికార్జున, రవి పట్టన్‌శెట్టి
◆ పలువురికి సేవా పురస్కారాలు ◆ ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు



జెండా ఎగురవేస్తున్న విశాఖ కలెక్టర్ మల్లికార్జున

జిల్లా సమగ్ర, సర్వతోముఖాభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విశాఖ, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు డాక్టర్ ఎ.మల్లికార్జున, రవి పట్టన్‌శెట్టి అన్నారు. జిల్లా కేంద్రాల్లో శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు.

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

జిల్లా అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎన్‌టిఆర్ స్టేడియంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందేమిస్తూ జిల్లాల్లోని వివిధ శాఖల ప్రగతిని వివరించారు. రైతు భరోసా, పిఎం కిసాన్ పథకం కింద 2,65,778 మంది రైతు కుటుంబాలకు రూ.304.43 కోట్లు పెట్టుబడి సాయం కింద అందించినట్లు తెలిపారు. నాడు-నేడు రెండో దశ కింద జిల్లాలో ఇప్పటి వరకు రూ.256 కోట్ల వ్యయంతో 605 ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ జరిగిందన్నారు. ఆరోగ్య శ్రీ పథకం కింద 57.21 కోట్లతో 25,117 మంది రోగులకు శస్త్ర చికిత్సలు చేసినట్లు తెలిపారు. అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణ పనులకు రూ.347 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. భూ సేకరణ పనులు ముగింపు దశలో వున్నాయన్నారు. కశింకోట -బంగారుమెట్ట, గవర వరం- కాశీపురం రోడ్డు విస్తరణ పనులు పురోగతిలో వున్నాయన్నారు. జలజీవన్ మిషన్ పథకం కింద రూ.197.73 కోట్లతో 2,62,845 ఇళ్లకు ఇంటింటికీ కుళాయి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. 314 జగనన్న కాలనీలకు విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. కార్యక్రమంలో ఎస్‌పి కెవి.మురళీకృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్‌రాజ్, ఎఎస్‌పిలు అధిరాజ్‌సింగ్, విజయభాస్కర్, మిగతా 2లో..



జెండాకు సెల్యూట్ చేస్తున్న అనకాపల్లి కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి



విశాఖలో బైకు ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న సిహెచ్.నర్సింగరావు

బిజెపి ఓటమితోనే రాజ్యాంగానికి రక్షణ

◆ 16న పారిశ్రామిక సమ్మె - గ్రామీణ బంద్
◆ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : 2024 ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని, దానికి మద్దతు ఇస్తున్న వారిని ఓడించడం ద్వారా మాత్రమే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు. రిపబ్లిక్‌డే సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం నుంచి బైకు ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని నర్సింగరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న మత సామరస్యానికి, సేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికవాదానికి విఘాతం కలిగిస్తోందన్నారు. దేశభక్తి పేరు చెప్పి దేశంలో వున్న ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలైన అంబానీ, అదానీలకు కట్టబెడుతోందన్నారు. రామాలయం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెడుతోందన్నారు. రైతులకు నష్టం చేసే నల్ల చట్టాలను, కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్‌ను తీసుకువచ్చిందని తెలిపారు. వీటి రద్దు కోసం కార్మిక, కర్షక ఐక్యతతో పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. రైతులకు స్వామినాధన్ కమిషన్ రిపోర్టును అమలు చేసి పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, భూ హక్కు చట్టం 22ను ఉపసంహరించాలని, ఆహారభద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, మిగతా 2లో..

29 నుంచి ఎపిఇఆర్‌సి ప్రజాభిప్రాయ సేకరణ

▶ వార్త 3లో..

రూ.1.75 లక్షల మద్యం పట్టివేత


▶ వార్త 6లో..

యువకుడు అనుమానాస్పద మృతి

▶ వార్త 3లో..

ఎన్నికలకు వైసిపి సిద్ధం

◆ నేడు సంగివలస వేదికగా జగన్ బహిరంగ సభ
◆ ఏర్పాట్లును పరిశీలించిన వైవి.సుబ్బారెడ్డి, బొత్స, అమర్‌నాథ్



సంగివలసలో సిద్ధమవుతున్న సభా వేదిక

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, తగరపువలస విలేకరి

సిద్ధం' పేరిట విశాఖ వేదికగా వైసిపి శనివారం ఎన్నికల శంఖారావం పూరించనుంది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత, సిఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డి మధ్యాహ్నం 3 గంటల నుంచి జివిఎంసి ఒకటో జోన్ పరిధి సంగివలసలో జరుగనున్న వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఇక్కడి నుంచే పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారు. 2019లో అధికారం చేపట్టిన తర్వాత భీమిలి ప్రాంతంలో సిఎం జగన్ పాల్గోనున్న తొలి సభ కావడంతో పాటు ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సభ కావడంతో ఇది ప్రత్యేకతను సంతరించుకుంది. స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇప్పటికే జన సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించారని నాయకులకు సూచించారు. వైసిపి రంగులతో వేదికను విశాలంగా, చూడముచ్చటగా శుక్రవారానికే తీర్చిదిద్దారు. ఎమ్మెల్సీ, ప్రోగ్రాం కో - ఆర్డినేటర్ తలశిల రఘురాం ప్రత్యక్ష పర్యవేక్షణలో వేదికను రూపొందించారు. 75 అడుగుల ఎత్తు, వంద అడుగుల పొడవు, మిగతా 2లో..

మున్సిపల్ బదిలీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో పలువురు కమిషనర్లను శుక్రవారం సాయంత్రం స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు బదిలీ అయిన వారిలో విశాఖపట్నానికి చెందిన పలువురు జోనల్ కమిషనర్ స్థాయి అధికారులు ఉన్నారు.

జివిఎంసి నుంచి బదిలీ అయినవారు..

జివిఎంసిలో జోనల్ కమిషనర్లుగా విధులు నిర్వహిస్తున్న బి.రాము మండపేట మున్సిపల్ కమిషనర్‌గా, ఎం.మల్లయ్య విజయనగరం మున్సిపల్ కమిషనర్‌గా, ఎస్.వెంకటరమణ సాలూరు మున్సిపల్ కమిషనర్‌గా, సింహాచలం పార్వతీపురం మున్సిపల్ కమిషనర్‌గా, కె.శివ ప్రసాద్ ఏలేశ్వరం మున్సిపల్ కమిషనర్‌గా, కె.కనక మహాలక్ష్మి జివిఎంసి ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా బదిలీ అయ్యారు. అదేవిధంగా జివిఎంసిలో డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎల్.రామలక్ష్మి బొబ్బిలి మున్సిపల్ కమిషనర్‌గా, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎ.చంద్రిక రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి కార్యదర్శిగా మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

పేదరిక నిర్మూలనకు సహకరించాలి

డిఆర్‌ఒ బి.దయానిధి, ఆర్‌డిఒ చిన్నికృష్ణ, డిఎస్‌పి పి.సుబ్బరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : పోలీసు బ్యారెక్స్ మైదానంలో విశాఖ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పోలీసు రక్షక దళాలు, ఎన్‌సిసి. క్యాడెట్లు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, జిల్లా యంత్రాంగం సాధించిన ప్రగతి అంశాలను తెలుపుతూ సాగిన శకటాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున జిల్లా ప్రగతిని తెలియజేశారు. జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టామని, అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందజేశామని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ శాఖల్లో పని చేస్తున్న 513 మంది అధికారులు, సిబ్బందికి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. శకటాల ప్రదర్శనలో జివిఎంసి శకటం ప్రథమ స్థానం దక్కించుకోగా, విఎంఆర్‌డిఎ ద్వితీయ, పాఠశాల విద్యా శకటం తృతీయ స్థానాల్లో నిలిచాయి. వేడుకల్లో శాసన మండలి సభ్యులు వరుదు కల్యాణి, పోలీసు కమిషనర్ ఎ.రవి శంకర్, జెసి కెఎస్.విశ్వనాథన్, జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ, డిఆర్‌ఒ మోహన్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికలకు వైసిపి సిద్ధం

50 అడుగుల వెడల్పుతో ఈ వేదికను ఏర్పాటు చేశారు. సుమారు లక్షా 50 వేల మందికి సరిపడేలా ప్రాంగణంలో ఏర్పాట్లు చేశారు. సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో వేదిక, ప్రాంగణం ఉన్నాయి. వేదికకు కొద్ది దూరంలో హెలీప్యాడ్ ఏర్పాటు చేశారు. రెండు వేల మందితో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

ఏర్పాట్ల పరిశీలన

సంగివలస వద్ద బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను పార్టీ అధినాయకులు శుక్రవారం పరిశీలించారు. ఉత్తరాంధ్ర వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి ముత్తంవెట్టి శ్రీనివాసరావు, యువజన నాయకులు అవనాపు విక్రమ్ తదితరులు సభా స్థలికి చేరుకుని ఏర్పాట్లు తీరును అడిగి తెలుసుకున్నారు. తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు దురుద్దేశపూర్వకంగా చేస్తున్న విమర్శలను, ఆరోపణలను ఏ విధంగా ఎదుర్కోవాలి ? వారికి ఏ విధంగా సమాధానం చెప్పాలి ? అన్న అంశంపై పార్టీ కేడర్‌కు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేయనున్నారని చెప్పారు. టిడిపి, జనసేన పొత్తు అంశంపై స్పందిస్తూ చంద్రబాబు తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడైనా ధర్మాన్ని పాటించారా ? అని ప్రశ్నించారు. జనసేన, టిడిపి మధ్య ఉన్న పొత్తు ధర్మాన్ని చంద్రబాబు విస్మరించినట్లు పవన్ చెప్పడం బట్టి వారి మధ్య ఎలాంటి అవగాహన ఉందో అర్థమవుతుందని అన్నారు.

జగన్ షెడ్యూల్ ఇలా..

శనివారం మధ్యాహ్నం 2 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి జగన్ విశాఖకు బయల్దేరనున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి హెలీకాప్టర్‌లో నేరుగా మధ్యాహ్నం 3 గంటలకు భీమిలి నియోజకవర్గం సంగివలస ఎన్‌ఆర్‌ఐ కాలేజీ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో పోలమాంబ టెంపుల్‌కు వెళ్తారు. సంగివలస గ్రామంలోని సభా స్థలి వద్దకు 3.30 గంటలకు వస్తారు. 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొంటారు. సాయంత్రం 5.10 గంటలకు సంగివలస నుంచి హెలీకాప్టర్‌లో విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు వెళ్తారు. అక్కడి నుంచి విమానంలో గన్నవరం, అనంతరం రోడ్డు మార్గాన తన నివాసానికి చేరుకుంటారు.

మున్సిపల్ బదిలీలు

బదిలీ అయ్యారు.

జివిఎంసికి వచ్చే వారు

బొబ్బిలి మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్ఎస్.శ్రీనివాస్, అమలాపురం మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న వి.లిపి నాయుడు, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కె.హేమావతి జివిఎంసికి బదిలీపై రానున్నారు. ఇక్కడ జెడ్‌సిలుగా బాధ్యతలు తీసుకోనున్నారు. పెద్దాపురం మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న జె.సురేంద్ర సూపరింటెండెంట్‌గా జివిఎంసికి బదిలీ అయ్యారు. నందిగామ మున్సిపాలిటీలో కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.జయరాం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా జివిఎంసికి రానున్నారు.

ఆకట్టుకున్న పిఎంజె ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రఖ్యాత పిఎంజె జ్యూయలర్స్ సంస్థ నోవాటల్‌లో మూడు రోజులపాటు తలపెట్టిన ఎగ్జిబిషన్ తొలిరోజైన శుక్రవారం ఆకట్టుకుంది. పది వేలకు పైగా హ్యాండిక్రాఫ్ట్ డిజైన్లను ప్రదర్శించారు. విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవివి.సత్యనారాయణ, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారితోపాటు పిఎంజె జ్యూయలర్స్ ఎపి స్టేట్ హెడ్ హైదర్ అలీ, వైజాగ్ హెడ్ ఆనంద్ జిలగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఎంవివి.సత్యనారాయణ మాట్లాడుతూ కళాత్మక ఆభరణాల రూపకల్పనలో పిఎంజె విశిష్ట గుర్తింపు పొందిందన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన తలారి సురేష్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల సమక్షంలో విశాఖ నగరానికి చెందిన నాయకులు తలారి సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షర్మిల ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. అనంతరం కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటాన్ని షర్మిలకు తలారి సురేష్ అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

బిజెపి ఓటమితోనే రాజ్యాంగానికి రక్షణ

(మొదటి పేజీ తరువాయి..) స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రతిపాదన విరమించాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు, ఇతర ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. మోడీ అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న పారిశ్రామిక సమ్మె - గ్రామీణ బంద్ జరుగుతున్నాయని, వీటిలో కార్మికులు, రైతాంగం, ప్రజానీకం పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీ జడ్జి కోర్టు, జగదాంబ జంక్షన్, వాచ్‌హౌస్, పూర్ణా మార్కెట్, కొత్తరోడ్డు మీదుగా పోలీసు బేరక్స్, డాబాగార్డెన్స్, ఎల్ఐసి, ఆర్‌టిసి కాంప్లెక్స్ మీదుగా తిరిగి జివిఎంసి వద్దకు చేరుకుంది. దీనికి ముందుగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద భారత రాజ్యాంగం పీఠికలోని అంశాలను చదివి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, పిఒడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిఐటియు జిల్లా నాయకులు బి.జగన్, ఎం.సుబ్బారావు జి.అప్పలరాజు, పి.మణి, పివిఎస్‌బి.రాజు, వి.కృష్ణారావు, టి.నూకరాజు, కెవిపి.చంద్రమౌళి, వి.తులసీరామ్, వై.రాజు, జక్కన్న, పి.వెంకటరావు, ప్రకాశరావు, ఐఎఫ్‌టియు నాయకులు పి.లక్ష్మి, కె.మల్లన్న, దుర్గ, చిన్నారి, గోవింద్ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

అనకాపల్లి : అఖిలభారత సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు శుక్రవారం కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ట్రాక్టర్, బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సిఐటియు కార్యాలయం వద్ద రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయనబాబు జెండా ఊపి ప్రారంభించారు. అక్కడ నుండి ఎమ్మార్వో ఆఫీసు, రింగ్ రోడ్, రైల్వే స్టేషన్, మెయిన్ రోడ్డు మీదుగా నెహ్రూ చౌక్ ప్రధాన కూడలి వరకు ర్యాలీ సాగింది. అనంతరం అక్కడ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బిజెపి విధానానికి నిరసనగా మోకాళ్లపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు, విద్యుత్ సంస్కరణ బిల్లుకి వ్యతిరేకంగా సంవత్సరకాలం పాటు దేశ రైతాంగం ఢిల్లీలో చేసిన పోరాటం సందర్భంగా మూడు చట్టాలు రద్దు చేస్తానని దేశ ప్రధాని హామీ ఇచ్చి, ఇప్పటికి రెండు సంవత్సరాలు గడుస్తున్నా చట్టాలను రద్దు చేయకపోవడం దారుణమన్నారు. బిజెపి ప్రభుత్వ విధానాలపై ఫిబ్రవరి 16న జరుగు గ్రామీణ భారత బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్.శంకరరావు, జి.కోటేశ్వరరావు, వివి. శ్రీనివాసరావు (సిఐటియు), వైఎన్ భద్రం, ఆర్.దొరబాబు (ఏఐటీయూసీ), ఆర్.అప్పలరాజు, కోరిబిల్లి శంకర్రావు (రైతు సంఘం), గణేష్ (రైతు కూలి సంఘం), బాలు గాడి (కిసాన్ మోర్చా), కాళ్ల తేలయ్య బాబు (కౌలు రైతు సంఘం), సిహెచ్.శివాజీ, అల్లు రాజు, (డివైఎఫ్ఐ), చిన్ని యాదవ్ పాల్గొన్నారు.



అనకాపల్లిలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న నాయనబాబు











పలువురికి సేవా పురస్కారాలు

ఎంవిపి.కాలనీ : పనితీరులో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలువురు అధికారులకు విశాఖ జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున, ఉన్నతాధికారులు శుక్రవారం పురస్కారాలు అందజేవారు. కె.ఫణి కుమార్ (టెక్నికల్ ఆఫీసర్. పబ్లిక్ హెల్త్ ఎస్ఇ ఆఫీస్), వై.శ్రీనివాసరావు (అదనపు కమిషనర్ జనరల్, జివిఎంసి), ఎస్ఎస్.వర్మ (అదనపు కమిషనర్ ఫైనాన్స్, జివిఎంసి), బి.సురేష్ కుమార్ (చీఫ్ సిటీ ప్లానర్, జివిఎంసి), పి.రవికృష్ణరాజు చీఫ్ ఇంజినీర్, జివిఎంసి) అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు.

ఆదివాసీ యువతకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

గ్రూప్ 2 స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆదివాసీ యువతకు డాబా గార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం గ్రూప్ 2 స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం సాగింది. సంఘం జిల్లా అధ్యక్షులు కిముడు చిన్నంనాయుడు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ స్టడీ మెటీరియల్‌ను ఆదివాసీ యువతీ యువకులకు అందజేశారు. సుమారు 220 మంది విద్యార్థులు మెటీరియల్‌ను స్వీకరించారు. అలాగే గ్రూప్ 1, 2 అభ్యర్థులకు ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ క్రాంతికార్ వ్యక్తిత్వ వికాస శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం సీనియర్ నాయకులు టి.చిట్టిబాబు, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ వి.తిరుపతిరావు, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోరాబు సత్యనారాయణ, విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.కోటేశ్వరరావు, ఆర్.సత్యారావు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఎస్.గీత, కిముడు జానకి రాజు, వీరాస్వామి, 300 మంది విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, వేదికపై క్రాంతికార్

29 నుంచి ఎపిఇఆర్‌సి

ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి -పిఎం పాలెం : 2024-25 నుంచి 2028-29 ఆర్థిక సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై ఈ నెల 29 నుంచి వచ్చేనెల ఒకటో తేదీ వరకు నాలుగు రోజులపాటు ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ఎపిఇపిడిసిఎల్ మూడో జోన్ ఆపరేషన్స్ ఇఇ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. విశాఖపట్నం తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయం నుంచి కమిషన్ ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ చేపడతారనన్నారు. వర్చువల్ విధానంలో ప్రజలు, వినియోగదారులు పాల్గొని తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు చెప్పవచ్చన్నారు.. ఈ మేరకు మధురవాడ విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఆయా రోజుల్లో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లు చేశామన్నారు. ఎవరైనా కార్యక్రమంలో పాల్గొనవచ్చునని, ముందుగా 9490606924 ఫోన్ నంబరుకు సంప్రదించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు.

వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమి తథ్యం

ప్రజాశక్తి -తగరపువలస : మరో మూడు నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి ఓటమి తథ్యమని స్థానిక కాంగ్రెస్ నాయకులు జోస్యం చెప్పారు.శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పిసిసి ప్రధాన కార్యదర్శిగాదం మహేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల సంక్షేమాన్ని గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. సీనియర్ నేతపల్లా వెంకట రావు మాట్లాడుతూ, ప్రభుత్వ రంగపరిశ్రమలు, సంస్థలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు కట్ట బెడుతోందని ఆరోపించారు. చిట్టి వలస జ్యూట్ మిల్లు మూతబడి వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, స్థానికంగా ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ హామీ నేటికీ కలగానే మిగిలిపోయిందని దుయ్యబట్టారు. పార్టీ సీనియర్ నాయకులు కదిరి జగన్నాథం మాట్లాడుతూ దేశ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు.సమావేశంలో పార్టీ నాయకులు పోతిన ఎల్లాజీ, నిమ్మకాయల పైడిరాజు, కె సన్యాసిరావు పాల్గొన్నారు

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి పెనుముప్పు

ప్రజాశక్తి -తగరపువలస : ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లుతోందని చిప్పాడ దివీస్ సంస్థ జనరల్ మేనేజర్ వైఎస్ కోటేశ్వర రావు అన్నారు. శుక్రవారం ప్లాస్టిక్ రహిత పర్యావరణం ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తూ దివీస్ పరిశ్రమ నుంచి గుడివాడ వరకు నిర్వహించే బైక్ ర్యాలీని జనరల్ మేనేజర్ ఎంఎస్‌ఎన్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, ప్లాస్టిక్ సంచులను వాడొద్దని, వాటికి బదులు జ్యూట్, గుడ్డ సంచులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో స్థానికులు మహేష్, రమణ, రమేష్ పాల్గొన్నారు. అనంతరం మూలకుద్దులో క్రికెట్ పోటీలను నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, ప్రసాద్, విజయ భాస్కర్, సురేష్ కుమార్ పాల్గొన్నారు

నిరుపయోగంగా ఈతకొలను

అరకొర పనులతో వినియోగానికి దూరం

మందుబాబులకు అడ్డాగా మారిన వైనం

పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టని నేతలు



వ్యర్థాలు, పిచ్చిమొక్కలతో అధ్వానంగా ఉన్న స్విమ్మింగ్‌పూల్

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 65వ వార్డు వికాస్ నగర్‌లో ఏర్పాటు చేసిన ఈతకొలను ఏళ్లతరబడి నిరుపయోగంగా ఉంది. 2009లో అప్పటి జివిఎంసి పాలకవర్గం ఈతకొలను నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. స్విమ్మింగ్‌పూల్‌కు నాలుగు వైపులా భారీ గోడలు, కొలను నిర్మాణం చేపట్టిన తర్వాత సంబంధిత కాంట్రాక్టుకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో పనులను అర్థాంతరంగా నిలిపివేశారు. తర్వాత జివిఎంసి కౌన్సిల్ లేకపోవడం, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో సగం పనులతోనే ఉండిపోవడంతో నిరుపయోగంగా మారింది.

గాజువాక ప్రాంతంలో ప్రభుత్వం, జివిఎంసి పరంగా ఈతకొలను లేదు, కర్ణంపాలెంలో ప్రైవేటు స్మిమ్మింగ్ పూల్ ఉన్నప్పటికీ దాని వినియోగానికి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేయడంతో ప్రజలు ఆసక్తి చూపడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో జివిఎంసి నిధులతో సగం వరకు నిర్మించిన వికాసనగర్‌లోని ఈతకొలనను పూర్తిచేసి, వినియోగంలోకి వస్తే స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

గేట్లు దొంగల పాలు.. మందుబాబులకు నెలవు

అర్థాంతర నిర్మాణంతో వినియోగానికి దూరంగా ఉండడంతో ఈత కొలను గేట్లు దొంగల పాలయ్యాయి. ఇక రాత్రి వేళల్లో ఇది మందుబాబులకు, ఇతర అసాంఘిక చర్యలకు నిలయంగా మారింది. మందుబాబులు తాగి పడేసి బీరు, బ్రాందీ సీసాలు, ఇతర వ్యర్థాలతోపాటు, పెరిగిన పిచ్చి మొక్కలతో ఈత కొలను అధ్వానంగా దర్శనమిస్తోంది. ఈతకొలను లోపల సైతం పిచ్చి మొక్కలు పెరగడంతో విషసర్పాలు, కీటకాలకు ఆవాసంగా మారిందని, రాత్రి వేళల్లో అవి సమీప నివాసాల్లోకి చేరుతున్నాయని స్థానికులు భయభ్రాంతులకు గురవుతన్నారు. దీనిపై స్థానిక కార్పొరేటర్ నరసింహ పాత్రుడు కూడా జివిఎంసి ఉన్నతాధికారి దృష్టి తీసుకువెళ్లి నిధులను పెంచారు. ఇప్పటికైనా జివిఎంసి యంత్రాంగం స్పందించి, పెండింగ్ పనులు పూర్తి చేసి దీన్ని వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

దీనిపై జీవీఎంసీ గాజువాక జోనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాదు బాబును వివరణ కోరగా, దీనికి సంబంధించిన నూతన ఎస్టిమేషన్ వేసామని, త్వరలో మిగతా పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఎప్పటికి జీవీఎంసీ కమిషనర్ దష్టికి తీసుకువెళ్లేమని, తెలిపారు. త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.

మసీదు అదనపు అంతస్తుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆరిలోవ : 13వ వార్డు ఆరిలోవ కాలనీ చివరి బస్టాపు వద్ద మసీదు అదనపు అంతస్తు నిర్మాణానికి శుక్రవారం విశాఖ ఎంపి, వైసిపి తూర్పు సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ముస్లిం మత పెద్దల సమక్షంలో శంకుస్థాపన చేసారు. రూ 25 లక్షల మైనార్టీ నిధులతో సామాజిక అవసరాల కోసం మసీదుపై అదనపు అంతస్తును నిర్మిస్తున్నారు. ఈసందర్భంగా ఎంపి సత్యనారాయణ మాట్లాడుతూ, త్వరితగతిన నాణ్యతతో పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు మంజూరైన నిధులు చాలకపోతే, తన సొంత నిధులను సమకూరుస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో వార్డు వైసిపి ఇన్‌చార్జ్ కెల్ల సత్యనారాయణ, వైసిపి ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఫరూఖ్, కార్పొరేటర్ బర్కత్ ఆలీ, వైసిపి నాయకులు పిల్లి వీర్రాజు, బేతా దుర్గారావు, వెంకట రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రెషర్ కుక్కర్ వితరణ

ప్రజాశక్తి-పెందుర్తి : 94వ వార్డు, ఆర్ఆర్ వెంకటాపురం ప్రాథమిక పాఠశాలకు గొంతిన వెంకటరమణ కుటుంబ సభ్యులు ప్రెషర్ కుక్కర్‌ను శుక్రవారం వితరణగా అందజేశారు. విద్యార్థులకు వాటర్‌బాటిళ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా హెచ్‌ఎం నూకరత్నం మాట్లాడుతూ, పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణకు ప్రెషర్ కుక్కర్ బహూకరణపై హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఉపాధ్యాయులు వసంతలక్ష్మి, ప్రమీల, బందావనీ, గొంతిన వెంకటరమణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంంగా గొలగాని జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - ఆరిలోవ :11వ వార్డు సీనియర్ వైసిపి నేత, మేయర్ భర్త గొలగాని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు శుక్రవారం తన నివాసం వద్ద శుక్రవారం నిర్వహించారు. పలు వార్డుల పార్టీ నాయకులు, కార్యకర్తలు, జివియంసి సిబ్బంది పలు స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెదగదిలి శివాలయంలో పేదలకు, భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

ప్రతిభా అవార్డు గ్రహీతలకు అభినందన



ప్రశంసాపత్రాలతో ఎనిమిదో జోన్ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది

ప్రజాశక్తి- వేపగుంట : గోశాల జంక్షన్ నుండి అడవివరం జంక్షన్ వరకు బిఆర్‌టిఎస్ రోడ్డు విస్తరణ పనుల్లో విశేషకృషి చేసిన జివిఎంసి జోనల్ కార్యాలయంలోని జెడ్‌సి, ప్రత్యేకాధికారితోపాటు పట్టణ టౌన్‌ప్లానింగ్ అధికారులకు గణతంత్ర అవార్డులు రావడంపై హర్షం వ్యక్తమౌతోంది. డిప్యూటీ సిటీ ప్లానర్ ఎస్ వెంకటేశ్వరరావు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్‌కుమార్, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, స్పెషల్ ఆఫీసర్ చక్రవర్తి గణతంత్ర అవార్డులను అందుకున్నారు. వీరికి స్థానిక కార్యాలయ సిబ్బంది అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

పద్మనాభం : మండలంలోని పలువురు ఉద్యోగులు ఉత్తమ సేవలకు గణతంత్ర ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు. అవార్డు స్వీకరించిన వారిలో ఇఒపిఆర్‌డి కెవివిఎస్.కుమార్, తులవలస పంచాయతీ కార్యదర్శి బివి రవి, తునివలస సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ కిరణ్, పాండ్రంగి సచివాలయం డిజిటల్ సహాయకులు విశ్వేశ్వరరావు, గంధవరం, నేరెళ్లవలస సర్వే సహాయకులు లలిత, వెంకట పద్మావతి ఉన్నారు.

అనందపురం :ఉత్తమ సేవలకు స్థానిక ఎంపిడిఒ లవరాజు, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎం. గంగునాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి మూర్తి, చందక పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వెల్ఫేర్ అసిస్టెంట్ చిట్టిబాబు, గొట్టిపల్లి ఎఎన్‌ఎం లావణ్య, ఆశా కార్యకర్త దేవి గణతంత్ర పురస్కారాలను కలెక్టర్ మల్లికార్జున నుంచి స్వీకరించారు. వీరిని పలువురు అభినందించారు.

రైతు నేస్తం ఝాన్సీకి ప్రతిభా పురస్కారం

మధురవాడ : శ్రీమతి బంగారు ఝాన్సీకి భారత గణతంత్ర దినోత్సవం రోజున ప్రతిభా పురస్కారం



అవార్డు స్వీకరిస్తున్న మధురవాడ పిహెచ్‌సి డాక్టర్ ప్రశాంతి

అందుకున్నారు. మిద్దె తోట, ఆర్గానిక్ పంటలతో ప్రాచుర్యం పొందిన మధురవాడకు చెందిన మిద్దె తోట నిర్వాహకురాలు, రైతునేస్తం పురస్కార గ్రహీత బంగారు ఝాన్సీ వాలంటరీ విభాగంలో గణతంత్ర ప్రతిభా పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ మల్లికార్జున, సిపి రవిశంకర్‌ల నుంచి స్వీకరించారు. మధురవాడ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ప్రశాంతి ఉత్తమ సేవలకు గణతంత్ర పురస్కారం స్వీకరించారు.

నేరాలు ఘోరాలు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

- గృహోపకరణాలు, నిత్యావసరాలు దగ్ధం

ప్రజాశక్తి బుచ్చయ్యపేట :మండలంలోని రాజాం గ్రామం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి గ్రామానికి చెందిన మరిసా మేరీ ఇంట్లో ఉన్న గృహోపకరణాలు కాలి బూడిదయ్యాయి. ఉదయం 10 గంటల సమయంలో ఫ్రిజ్ వెనుక భాగంలో గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. దీంతో ఫ్రిజ్‌తో పాటు కుట్టు మిషన్, వంటపాత్రలు, బియ్యం, పప్పుదినుసులు, రూ.20 వేలు నగదు అగ్నికి ఆహుతయ్యాయి. బాధితరాలు మేరీ బాధిత కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ మరిసా నాని పరామర్శించి రూ.3వేలు నగదు, 25 కేజీల బియ్యం అందజేశారు. తహశీల్దార్‌కు సమాచారం అందజేసినట్లు కుటుంబీకులు తెలిపారు.

యువకుడు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి -మధురవాడ: మారికవలస ఓజోన్ వ్యాలీలో యువకుడు అనుమానాస్పద మృతి కలకలం రేపింది. సిఐ వై.రామకృష్ణ తెలిపిన వివరాలివి.. బోయిపాలెం దరి గంభీరం ప్రాంతానికి చెందిన పిల్లి రాజేష్ (23) జివిఎంసి భూగర్భ పైపు లైన్ విభాగం లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం ఎప్పటి లాగే విధులకు వెళ్లిన రాజేష్ ఇంటికి తిరిగిరాకపోవడంతో కుటుంబసభ్యులు పలుచోట్ల గాలించారుజ శుక్రవారం ఉదయానికి ఓజోన్ వ్యాలీ సమీపంలో రాజేష్ విగత జీవిగా పడి ఉన్నాడన్న సమాచారంతో పరిశీలించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని కెజిహెచ్‌కు పోస్టుమార్టానికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

పంచదార బస్తాలు స్వాధీనం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : అక్రమంగా తరలిస్తున్న పంచదార బస్తాలను బుచ్చయ్యపేట రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పంచదారతో బెల్లం తయారీ చేస్తున్న మండలంలోని బెల్లం క్రషర్లకు కర్ణాటక నుంచి అక్రమంగా తరలిస్తున్న పంచదార బస్తాలను ముందస్తు సమాచారంతో గురువారం మండలంలోని పెద్దమదిన వద్ద రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. ఆ పంచదార విలువ రూ.12.40 లక్షలు ఉంటుందని తహశీల్దారు అరుణ చందు తెలిపారు.

ముగ్గురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని సీతయ్య పేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు శుక్రవారం పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకున్నట్లు ఎస్ఐ డి.ఈశ్వరరావు తెలిపారు. వారి నుండి రూ.3810 నగద స్వాధృనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-సీతమ్మధార : 44వ వార్డు ముస్లిం తాటిచెట్లపాలెంలో రూ.2. 01కోట్ల రూపాయల వ్యయంతో సిసి.రోడ్లు పలు అభివృద్ధి పనులకు జివిఎంసి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు శంకుస్థాపన చేశారు. వార్డులో పార్కు అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం ,ఎఇఇ రమణమ్మ, వార్డు నాయకులు హబీబ్, గోపి, సీతారాములు, హీరా, కాయల రామారావు, తిరుపతి, ముస్తఫా, శ్రీను, వెంకట, ప్రసాద్, అసోసియేషన్ పెద్దలు పాల్గొన్నారు.

ఓటుతోనే సామాజిక మార్పు

ప్రజాశక్తి- సీతమ్మధార : ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఓటు ద్వారా తమకు న్యాయం చేసే పాలకులను ఎన్నుకునేలా ప్రజల్లో మార్పురావాలని భారత్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు చింతాడ సూర్యం అన్నారు శుక్రవారం పౌర గ్రంథాలయంలో పార్టీ మేనిఫెస్టో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ తరపున ఉత్తరాంధ్ర నుంచి ఐదు ఎంపీ స్థానాలు, 30 ఎమ్మెల్యే స్థానాల్లో పోటీకి అభ్యర్థులను ఎంపిక చేసి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో జంగల్ చిన్నారావు, బేతాళ రాజారావు, రమణమ్మ, రాజేశ్వరి, గౌరీ నాయుడు, రమేష్ పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

★ ఊరూ, వాడా ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు



గౌరవ వందనం స్వీకరిస్తున్న స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్‌భట్

75వ గణతంత్ర దినోత్సవాన్ని పలుచోట్ల ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాల వద్ద జాతీయపతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనాన్ని సమర్పించారు. రాజకీయ పార్టీల నేతలు వేడుకల్లో పాల్గొన్నారు.

(ప్రజాశక్తి విలేకర్ల యంత్రాంగం)

స్టీల్‌ప్లాంట్‌లో...

ఉక్కునగరం: ఉక్కునగరంలోని తృష్ణ మైదానంలో గణతంత్ర వేడుకల్లో సిఎండి అతుల్‌భట్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా సిఐఎస్ఎఫ్ జవాన్ల గౌరవ వందనం స్వీకరించారు. మార్చ్‌ఫాస్ట్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎకె.బక్షి, పర్సనల్ డైరెక్టర్ పాండే, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కరుణరాజు, వి స్టీల్ మహిళా సమితి అధ్యక్షురాలు నుపూర్ బట్ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌టిఎల్‌లో...

కరాస: డిఆర్‌డిఓ అనుబంధ ఎన్ఎస్‌టిఎల్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండాను సంస్థ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధునాతన సాంకేతికను ఉపయోగించి భారత నౌకాదళానికి అవసరమైన ఆయుధ పరిపుష్టికి ఎన్ఎస్‌టిఎల్ బృందం చేస్తున్న కృషి పట్ల సంతోషం వ్యక్తం చేశారు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, శాస్త్రవేత్తలు, అధికారులు, నేవీ అధికారులు, ఎన్ఎస్‌టిఎల్ సివిల్ ఎంప్లాయిస్ యూనియన్ వర్క్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎపిఇపిడిసిఎల్‌లో...

సీతమ్మధార : ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో సంస్థ సిఎండి పృథ్వీరాజ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవవందనం సమర్పించారు. సంస్థ ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో జరిగిన వేడుకల్లో ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు పాల్గొన్నారు. ఎ.లక్ష్మీపతిరావు జెండా ఎగురవేశారు.

విశాఖ పోర్టులో..

అక్కయ్య పాలెం పోర్టు స్టేడియంలో జరిగిన వేడుకల్లో విశాఖ పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు పాల్గొన్నారు. పోర్టు ప్రగతిని వివరించారు.

వీఎంఆర్‌డిఎలో..

విఎంఆర్‌డిఎ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, విఎంఆర్‌డిఎ కమిషనర్ డాక్టర్ ఎ.మల్లికార్జున జెండా ఎగురవేశారు. జాయింట్ కమిషనర్ వి.రవీంద్ర, సెక్రటరీ డి.కీర్తి పాల్గొన్నారు. జిల్లా మలేరియా అధికారి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎన్‌విబిడిసిపి డిప్యూటీ డైరెక్టర్ రామనాథం పాల్గొన్నారు.

విఎస్ఇజెడ్‌లో...

ఉక్కునగరం : విఎస్ఇజెడ్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో సంస్థ జోనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ ముప్పాళ్ల పాల్గొని, జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశం ఆకాంక్షలు, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ ఏడాది రిపబ్లిక్‌డే వికసిత్ భారత్, భారత్ లోక్‌తంత్ర మాతృక థీమ్‌తో జరుపుకుంటున్నామన్నారు. విఎస్ఇజెడ్ జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ ఆర్‌ఎ.ప్రవీణ్‌కుమార్, స్పెషిఫైడ్ ఆఫీసర్ వరప్రసాద్‌వర్మ పాల్గొన్నారు.

వాల్తేరు రైల్వేలో..

ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్తేరు డివిజన్‌లో రైల్వే డివిజనల్ మేనేజర్ సౌరభ్ ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వాల్తేరు రైల్వే ఫుట్‌బాల్ స్టేడియంలో జరిగిన వేడుకల్లో ఆయన గౌరవ వందనం స్వీకరించారు. సేవల్లో ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు ఇచ్చారు. .

నేవీలో..

ఐఎన్ఎస్ సర్కార్స్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో ఈస్టర్న్ నేవల్ కమాండ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా జెండా ఎగురవేశారు. ఎయులో జరిగిన వేడుకల్లో విసి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

గీతంలో ..

మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జాతీయ పతాకాన్ని విసిప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం ఎగురవేశారు కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, జిమ్సర్ ప్రోవిసి డాక్టర్ బి. గీతాంజలి, సైన్స్ డీన్ ఎస్.కృష్ణ, గీతం దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సీతారామరాజు, గీతం స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ య.విజయకుమార్, ఎన్‌సిసి అధికారులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పరిమళ వేణు, పాల్గొన్నారు.

సెవెన్ హిల్స్ ఆసుపత్రి వద్ద

విశాఖ కలెక్టరేట్ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తోందని, దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత కార్మికులందరిపైనా ఉందని సెవెన్ హిల్స్ కార్మికుల సంఘం అధ్యక్షులు వై.రాజు అన్నారు. ఆసుపత్రి జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఆయన మాట్లాడారు. సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి కెవిపి.చంద్రమౌళి రాజ్యాంగ పీఠికను కార్మికులతో చదివించి ప్రమాణ స్వీకారం చేయించారు. నాయకులు కె.నరసింగరావు ఎం.ఈశ్వరరావు, నూకరాజు, సలోమి, పద్మ, పైడితల్లి, రమణ, శ్రీను పాల్గొన్నారు.

అల్లూరి విజ్ఞాన కేంద్రం వద్ద..

అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జాతీయ పతాకాన్ని అల్లూరి విజ్ఞాన కేంద్రం ట్రస్టు కోశాధికారి వివిఎస్.పద్మనాభరాజు ఆవిష్కరించారు. రాజ్యాంగ ప్రవేశిక విశిష్టతను వివరించారు. విజ్ఞాన కేంద్రం బాధ్యులు జివిఎస్.రాజేశ్వరరావు అందరితో రాజ్యాంగ ప్రవేశికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు వి.తిరుపతిరావు పాల్గొన్నారు.

భీమునిపట్నం : స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ఆర్‌డిఓ ఎస్.భాస్కరరెడ్డి, మండలపరిషత్ వద్ద ఎంపిడిఓ డాక్టర్ ఎం.జానకి, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ సిహెచ్‌వి.రమేష్, జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద జెడ్‌సి బొడ్డేపల్లి రాము, ప్రభుత్వ డైట్‌లో ప్రిన్సిపల్ ఎల్.సుధాకర్, మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో మురళీకృష్ణ, డిగ్రీ కళాశాలలో డాక్టర్ మంజుల, జూనియర్ కాలేజీలో సూర్యప్రసాద్ జాతీయ పతకాలను ఆవిష్కరించారు. స్థానిక వైసిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి మురళీకృష్ణ, డైరెక్టర్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్, ఫార్మసీ, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు ప్రిన్సిపల్స్ రాజు, రామకృష్ణ, అర్జునరావు పాల్గొన్నారు.కెనరా బ్యాంకు మధురవాడ బ్రాంచి ఆధ్వర్యాన స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ ఎం సతీష్ పాల్గొన్నారు.స్థానిక టిడిపి కార్యాలయం వద్ద, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు జాతీయపతాకాన్ని ఆవిష్కరించగా, గంటా నూకరాజు, పాసి నరసింగరావు పాల్గొన్నారు

వేపగుంట : 52వ వార్డు ఉడా లేఅవుట్ గ్రీన్ బెల్ట్ వాకర్స్ పార్క్‌లో, శాంతినగర్ వార్డు సచివాలయం వద్ద, పాత కరాస జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో, నేతాజీ నగర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో గణతంత్ర వేడుకల్లో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పాల్గొని, జాతీయజెండాను ఆవిష్కరించారు.

పద్మనాభం: మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కె.వేణుగోపాల్, మండల పరిషత్‌లో ఎంపిడిఒ కె.ప్రభాకరరావు, పోలీస్‌స్టేషన్‌లో సిఐ జాతీయజెండాలను ఆవిష్కరించారు. పద్మనాభం కస్తూర్బా పాఠశాల, పద్మనాభం, రెడ్డిపల్లి బిసి హాస్టల్స్‌తోపాటు ఇతర ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల వద్ద జాతీయజెండాను ఆవిష్కరించారు.

ములగాడ : స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో గణతంత్ర వేడుకల్లో విశ్రాంత డిఐజి నందూరి సాంబశివరావు పాల్గొని జాతీయజెండా ఎగరేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, విద్యార్థినులు, ఎన్‌సిసి వాలంటీర్లు, క్యాడెట్లు పాల్గొన్నారు.

అల్లూరి కాలనీ పెద్దల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వార్డు టిడిపి అధ్యక్షులు మజ్జి మాలినాయుడు పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. జనసేన అధ్యక్షులు ఇంద్రజిత్, కోరుబిల్లి రాము, డొప్ప సన్యాసిరావు,పాల్గొన్నారు

గాజువాక: షీలానగర్ అప్‌కీప్, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి అసోసియేషన్ సభ్యులు జిసిఎస్. నాయుడు, పిఎస్ఎస్. రాజు, ఎస్. సత్యా రావు, వై.సత్యవతి శరత్‌చంద్ర, .ఎస్‌వివిఎస్. సుబ్బరాజు, డివిఎస్. శ్రీనివాసరావు, ఎన్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మధురవాడ: పిఎం.పాలెం పోలీస్‌స్టేషన్ వద్ద సిఐ వై.రామకృష్ణ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.. ఆదిత్య నగర్ బయపల్లి రెసిడెన్సీ వద్ద మధురవాడ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగోతి సూర్య ప్రకాష్ పతాకావిష్కరణ చేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడు జి బ్రహ్మాజీ, యల్లపు ఈశ్వరరావు, బెల్లపు పాపారావు, శ్రీపాద వెంకట రమణ, జగన్ మోహన్ చౌదరి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విసిసి ఆధ్వర్యంలో...

ములగాడ : విశాఖ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 62వ వార్డు త్రినాధపురంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధీ చిత్రపటానికి పూర్వ టీచర్ ఎంఆర్ కె జనార్దనరావు పూలమాలవేసి నివాళులర్పించారు. విసిసి మల్కాపురం జోన్ కన్వీనర్ ఇ.అరుణ, సహాయ కన్వీనర్ ఎస్‌విఎస్ సుధారాణి పాల్గొన్నారు అనంతరం ర్యాలీ నిర్వహించారు విసిసి బాలలు ఇ.చాతుర్య, చిన్మయి, అహల్య, లాస్య రాజరాజేశ్వరి సాయి హృదయేష్, లిఖిత పాల్గొన్నారు.

పిఎం పాలెం: ఎపిఇపిడిసిఎల్ మూడోజోన్ కార్యాలయంలో ఇఇ పోలాకి ప్రసాదరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. డిఇఇలు అనిల్ కుమార్, కిరణ్ కుమార్, ఎఎఒ ఫైనాన్స్ పి బంగారు నాయుడు, ఎం రమాదేవి, కొమ్మాది, పీఎం పాలెం, ఆనందపురం ఎఇలు డి నరేష్, ఎం అప్పలనాయుడు, ఎ.సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరిలోవ : విశాఖ సెంట్రల్ జైల్‌లో గణతంత్ర వేడుకల్లో పర్యవేక్షణాధికారి కిషోర్‌కుమార్‌జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో అదనపు పర్యవేక్షణాధికారి ఎం.వెంకటేశ్వర్లు, ఉప పర్యవేక్షణాధికారి పి.ఎస్. రామచంద్రరావు, ఎస్.కమలాకర్‌పాల్గొన్నారు.

గోపాలపట్నం : 90 వ వార్డు కాకానినగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే గణబాబు పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్పొరేటర్ బొమ్మిడి రమణ పాల్గొన్నారు.

ఆనందపురం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ లవరాజు, జెడ్‌పిటిసి కోరాడ వెంకటరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, బంక సత్యనారాయణ, ఇఒపిఆర్‌డి రామా రావు, పాల్గొన్నారు వెల్లంకి రవీంద్రభారతి పాఠశాలలో ఆనందపురం పిహెచ్‌సి డాక్టర్ షేక్ సహ్రాజ్ సాధియా జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిహెచ్‌ఒ పొట్టి. సాంబమూర్తి, హెచ్ఎం వి.ఎం.లక్ష్మి, ఉమామహేశ్వరరావు, ఎఇఎం రమణ పాల్గొన్నారు. ఆనందపురం హైస్కూల్, యుపి పాఠశాలలో సర్పంచ్ చందక లక్ష్మి జాతీయపతాకాన్ని ఆవిష్కరించగా, బంటుబిల్లి రమణమ్మ, సూరిబాబు, సెనగం రామారావు, చందక అప్పలనాయుడుపాల్గొన్నారు

సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో సీనియర్ నేత చొక్కాకుల వెంకటరావు, రంగలి జగన్నాథం, డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్.జాతీయజెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సిఐ ఎస్‌విజయకుమార్, ద్వారకా స్టేషన్‌లోసిఐ రమేష్, సీతమ్మధార రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఆనంద్ కుమార్, తాటిచెట్లపాలెం ఉర్దూ పాఠశాలలో జీవీఎంసీ ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు జాతీయజెండాను ఆవిష్కరించారు. బిజెపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, దొండపర్తి పద్మ పూజిత వీల్స్ మార్ట్‌లో సంస్థ అధినేత బసవరాజు జాతీయపతాకావిష్కరణ చేశారు. సాయిబాబా నాయుడు, వేణు పాల్గొన్నారు. గురుద్వార్ నవోదయ జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ భీశెట్టి రాము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



అల్లూరి విజ్ఞాన కేంద్రం వద్ద జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తున్న పద్మనాభరాజు

జివిఎంసిలో..

ఎంవిపి.కాలనీ : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన కమిషనర్ సాయికాంత్ వర్మ ఆధ్వర్యాన వేడుకలు జరిగాయి. తొలుత కార్యాలయ సమీపాన ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. మేయర్ గణతంత్ర దినోత్సవ సందేశమిచ్చారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. పోలీస్ బేరక్స్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో జివిఎంసి ప్రదర్శించిన ప్రగతి శకటానికి మొదటి స్థానం లభించింది.



గాంధీజీకి నివాళులర్పిస్తున్న జివిఎంసి మేయర్, కమిషనర్



విఎస్ఇజెడ్‌లో



రైల్వే పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న డిఆర్ఎం



ములగాడలో గాంధీజీకి విసిసి ప్రతినిధులు, చిన్నారుల నివాళి



జాతీయ పతాకావిష్కరణలో జివిఎంసి ఫ్లోర్‌లీడర్ బాణాల



ఎన్ఎస్‌టిఎల్‌లో...







కలెక్టర్ రవి చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న డిఆర్ఒ దయానిధి, డిఎంహెచ్ఒ హేమంత్, వ్యవసాయ శాఖ జెడి మోహనరావు, కలెక్టరేట్ ఎఒ శ్రీనివాసరావు, డిఇఒ వెంకట లక్ష్మమ్మ,








అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ అధికారి బి.రవి కిరణ్, డిఐపిఆర్ఒ ఇంద్రావతి, జిలా పరిశ్రమల అధికారి శ్రీధర్, జిల్లా పశువైద్యాధికారి ప్రసాదరావు, కిరణకుమారి, జిల్లా హార్టికల్చర్ ఆపీసర్ ప్రభాకరరావు

ఉత్తమ సేవా అవార్డుల ప్రదానం







స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి, కె.కోటపాడు ఎస్ఐ ధనుంజయ్, పాయకరావుపేట సిఐ అప్పలరాజు, పరవాడ ఎంపిడిఒ హేమసుందర్, విఆర్ఒ నేత రామ కాసు

ప్రజాశక్తి - అనకాపల్లి

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన జిల్లాలోని వివిధ శాఖల ప్రభుత్వ అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం అనకాపల్లిలో కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డులు అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో డిఆర్ఒ బి.దయానిధి, అనకాపల్లి ఆర్డీవో ఏజీ.చిన్నికృష్ణ, జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ జి రామారావు, డిఎంహెచ్ఒ డాక్టర్ హేమంత్, డ్వామా పీడీ ఈ.సందీప్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ఎస్ఆర్ఎన్వి.రమేష్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిఎస్ అండ్ ఎల్ఆర్వో గోపాలరాజు, డిపిఒ ఆర్.శిరీష రాణి, జిల్లా ట్రెజరీ ఆఫీసర్ విఎల్ సుభాషిణి, జిల్లా ఫారెస్ట్ అధికారి జి లక్ష్మణ్, హౌసింగ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె రమామణి, డిఎల్‌డిఒ ఎస్.మంజుల వాణి, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయకర్త డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె శచీదేవి, డబ్ల్యూడిఎపిజిఎస్‌సి అసిస్టెంట్ డైరెక్టర్ జివిబి జగదీష్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ బి.మోహనరావు, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బి.ప్రసాదరావు, జిల్లా సహకార శాఖ అధికారి పిఎన్ఎల్ కుమారి, జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ అధికారి బి.రవి కిరణ్, డిటి కో-ఆర్డినేటర్ ఈ.నాగలక్ష్మి, డిఈవో ఎం.వెంకట లక్ష్మమ్మ, డిపి అండ్ ఈవో ఎన్వి రమణ, డిడిఆర్ అండ్ ఎఫ్ఓ ఆర్వి రమణ, ఫిషరీస్ డిప్యూటీ డైరెక్టర్ పి.ప్రసాద్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి.ప్రభాకర్ రావు, డిఐపిఆర్ఓ కె.ఇంద్రావతి, డిఐసి జిఎం శ్రీధర్, ఎల్‌డిఎం కె సత్యనారాయణ, డిఎస్‌డిఓ, ఏపీఎస్ ఎస్‌డిసి టి చాముండేశ్వరరావు, కలెక్టరేట్ ఎఒ శ్రీనివాసరావు ఉన్నారు.

పరవాడ : పరవాడ ఎంపీడీవో హేమసుందర్‌రావు, పరవాడ పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు, భరిణికం పంచాయతీ కార్యదర్శి జానకేశ్వరబాబు, నాయుడుపాలెం పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు ఉత్తమ అవార్డులను జిల్లా కలెక్టర్ రవి చేతులు మీదుగా అందుకున్నారు.

సబ్బవరం : మండల తహశీల్దార్ బి.సత్యనారాయణ, ఎంపీడీవో బి రమేష్ నాయుడు, జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు ఎస్‌టి.రామకాసు, ఏఎస్ఓ రమాదేవి, మండల సర్వేయర్ కె.శ్రీనివాసరావు, పిహెచ్‌సి ప్రధాన వైద్యాధికారి ఎస్ఎన్ఆర్.చక్రవర్తి, అసకపల్లి విలేజ్ సర్వేయర్ కనకరాజు, సీడీపీఓ లలిత కుమారి, సిఎస్‌డిటి లీలా కుమారికి కలెక్టర్ రవి ఉత్తమ అవార్డులు అందజేశారు.

చోడవరం : చోడవరం పంచాయతీ ఈవో నారాయణరావు, కానిస్టేబుల్ వాసు, కార్మిక శాఖ అధికారి సూర్యనారాయణ ఉత్తమ సేవా అవార్డులు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.

కె.కోటపాడు : కె.కోటపాడు ఎస్సై ఆర్.ధనుంజయ్ ఉత్తమ ఎస్ఐ అవార్డును కలెక్టర్ రవి చేతుల మీదుగా అందుకున్నారు. ఆయన్ను పలువురు అభినందించారు.

బుచ్చయ్యపేట : మండల ఇంచార్జి తహసిల్దార్ అరుణ్ చంద్రకు తమ అధికారిగా కలెక్టర్ రావి చేతుల మీదుగా అవార్డును అందజేశారు. దీంతో ఆయన్ను పలువురు అభినందించారు.

మునగపాక : మండలంలోని చూచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఎస్తేరు రాణి ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఆమెను వైద్య సిబ్బంది అభినందించారు.

పాయకరావుపేట : పాయకరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పాలిన అప్పలరాజుకు ఉత్తమ పోలీస్ అధికారిగా ఎంపికయ్యారు. 2022లో సెప్టెంబర్ 14న పాయకరావుపేట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధుల్లో చేరిన అప్పలరాజుకు వరుసగా రెండవసారి ఉత్తమ పోలీస్ అధికారిగా అవార్డు దక్కడం విశేషం. అప్పలరాజుకు అవార్డు, ప్రశాంస పత్రాన్ని కలెక్టర్ అందజేశారు. పాయకరావుపేట ఎస్సై జోగారావుకు, పాయకరావుపేట కానిస్టేబుల్ దాసరీ చెంచయ్యకు ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

కోటవురట్ల : మండల వ్యవసాయ శాఖ అధికారిని సరోజిని, వెలుగు ఏపిఎం రమణ కుమారి, రాజుపేట సచివాలయ గ్రామ రెవెన్యూ అధికారి సూర్యనారాయణ, లింగాపురం సచివాలయ రెవెన్యూ అధికారి సతీష్, పందూరు సచివాలయ కార్యదర్శి జోస్న, రాజుపేట సచివాలయ కార్యదర్శి నరసింహారావు, సుంకపూర్ డిజిటల్ అసిస్టెంట్ సరోజినీ, గ్రామ విలేజ్ సర్వేయర్లు, కైలాస పట్నం సహీరాబాను, పీకే పల్లి వికాష్, ఉస్మాన్, రామచంద్రపాలెం విహెచ్‌ఏ గీత, ఆర్సిపాలెం విఏఏ హరి కలెక్టర్ చేసుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

మాడుగుల : కలెక్టర్ చేతుల మీదుగా ఎంపీడీవో పీఎస్ఎల్వి మీనా కుమారి, మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ సిహెచ్ నరసింహారావు, సత్యవరం పంచాయతీ సెక్రెటరీ కే.విశాలాక్షి, వీరనారాయణ పంచాయతీ సెక్రెటరీ ఈ.శంకర్, మాడుగుల సచివాలయం 3 డిజిటల్ అసిస్టెంట్ డి.రాజు, మాడుగుల సచివాలయం 1 వెల్ఫేర్ అసిస్టెంట్ ఏ అప్పలరాజు, పోతనపూడి ఆర్.బి.కె అగ్రికల్చర్ అసిస్టెంట్ టి.గౌరీ నాయుడు పురస్కారాలు అందుకున్నారు.

మాడుగుల : 108 ప్రాణాధార అత్యవసర సేవల విభాగంలో సరగడం వరప్రసాద్ కు పురస్కారం లభించింది. మండలంలోని కస్పా జగన్నాధపురం గ్రామానికి చెందిన ప్రఖ్యాత సూక్ష్మ కళానిపుణుడు సరగడం వరప్రసాద్ కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

నర్సీపట్నం టౌన్ : మండల పరిషత్ కార్యాలయంలో సూపరెంటెండెంట్ రమణ బాబు ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఎంపీడీవో జయ మాధవి, సిబ్బంది రమణ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కొత్తకోట : కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని రజిని, స్టాఫ్ నర్సు సిహెచ్ సుబ్బలక్ష్మి, మండల సర్వేయర్ ఆర్.సత్యనారాయణ, గుమ్మలపాడు విఆర్ మురళీకృష్ణ, చిన పాచిల విలేజ్ సర్వేయర్ రవికి అవార్డులు లభించాయి. టి.అర్జాపురం విలేజ్ సర్వేయర్ దేవి, గర్ణికం రెవెన్యూ సహాయకుడు సాయిలకు పురస్కారాలు అందుకున్నారు.

గొలుగొండ : మండల ఇన్‌చార్జ్ తహశీల్దార్ గారపాటి ఆనందరావు, గొలుగొండ మండల పంచయతీ కార్యదర్శి రఘు, చీడిగుమ్మల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ధనుంజై, మండల సర్వేయర్ చినబాబులు ఈ అవార్డులు అందుకున్నారు.

రోలుగుంట : రోలుగుంట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సురేష్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది.

మాకవరపాలెం : మండల సర్వేయర్ కె.శ్రీరామ్మూర్తికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా సర్వేయర్‌ను పలువురు అభినందించారు.



సెల్యూట్ చేస్తున్న పోలీసులు



సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు



రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేస్తున్న కార్మిక, రైతు సంఘాల నేతలు

రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం

ప్రజాశక్తి- అనకాపల్లి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిఐటియు, ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక దొడ్డి రామునాయుడు భవన్ వద్ద రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయనబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు జి.కోటేశ్వరావు, ఎం.అప్పలరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ, మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, లౌకికతత్వం, ప్రాథమిక హక్కులను మంటగలుపుతుందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించకుండా మోసగిస్తున్నారన్నారు. కార్మికవర్గం పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు, కర్రి అప్పారావు, నాయకులు ఆళ్ల మహేశ్వరావు, కె.తెల్లయ్యబాబు, నాగిరెడ్డి సత్యన్నారాయణ, కె.ఈశ్వరరావు, సిహెచ్.శివాజీ, పి.చలపతి, బి.నూకఅప్పారావు పాల్గొన్నారు.

కె.కోటపాడు : గణతంత్ర వేడుకలు సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని గొండు పాలెంలో ఆ పార్టీ నాయకులు ఎర్ర దేవుడు, సూరెడ్డిపాలెంలో వనము సూర్యనారాయణ, ఆనందపురంలో రొంగలి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసి, రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు.



గొండుపాలెంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ఆకట్టుకున్న వివిధ శాఖల శకటాలు, స్టాల్స్

ప్రజాశక్తి -అనకాపల్లి

స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన 75 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జాతీయ పతాకాన్ని ఎగురవేసి, పోలీసు వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా అనకాపల్లి డిఎవి హైస్కూల్, పినమడక ఎబిఎస్ స్కూల్, కసింకోట సెయింట్ జాన్స్ హైస్కూల్, సబ్బవరం, వడ్డాది కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వ్యవసాయ, పశు సంవర్ధక, డిఆర్‌డిఎ, డ్వామా, విద్య, రెవెన్యూ, మత్స్య, స్త్రీ శిశు సంక్షేమ, గృహ నిర్మాణం, వైద్య తదితర శాఖలు తమ ఉద్దేశాన్ని, నిర్వహిస్తున్న సంక్షేమం, అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను తెలిపే శకటాలను ప్రదర్శించాయి. వివిధ శాఖలు ద్వారా ప్రజలకు అందించే సహాయ సహకారాలపై స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. అగ్నిమాపక శాఖ ప్రమాదాలను నివారించే విధానాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి కెవి.మురళీకృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, ఏఎస్‌పిలు అధిరాజ్ సింగ్ రాణా, విజయ భాస్కర్, అసిస్టెంట్ కలెక్టర్ బి స్మరణ్ రాజ్, డిఆర్ఒ బి.దయానిధి, ఆర్డీవో ఏ.చిన్నికృష్ణ, డిఎస్‌పి, సుబ్బరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

ఘనంగా బివి.రావు వర్ధంతి

ప్రజాశక్తి-దేవరాపల్లి : భారతదేశ పౌల్ట్రీ పరిశ్రమ పితామహుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ బివి.రావు 28వ వర్ధంతి కార్యక్రమం మండలంలోని రైవాడ గ్రామం, బేతపూడిలో శుక్రవారం జరిగింది. ఆయన చిత్రపటానికి భారతీయ కోళ్ల సమన్వయ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు బర్నికాణ రామారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు పౌష్టికాహారం - గుడ్డు ప్రయోజనాలను వివరించారు. గుడ్లతో వివిధ రకాల వంటలను తయారు చేసే చిరు వ్యాపారులకు జాతీయ గుడ్ల సమన్వయ సంఘం ఆధ్వర్యంలో రూ.80 వేలు విలువచేసే వాహనాలను అందించి ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. అనంతరం పలు రకాల గుడ్ల వంటకాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ ఫెడరేషన్ సభ్యులు బర్నికాణ సాయినాధరావు, వైద్యాధికారిణి పూజ్య మేఘన, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వైస్ ఎంపీపీ గంగా భవాని, సర్పంచ్ చల్లా లక్ష్మీ నాయుడు, చల్లా నానాజీ, తాతీయ్యలు, నరసింహమూర్తి, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - పరవాడ : సంక్రాంతి సంబరాల్లో భాగంగా రాంకీ ఫౌండేషన్ సౌజన్యంతో రియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్ఐ ఎస్ సురేష్, విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధర్ భక్షి, రాంకీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ కబాడీ, వాలీబాల్, కోకో, ముగ్గులు, సంస్కృతిక, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, వ్యక్తిగత మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవీఎన్ రావు, రియా ఫౌండేషన్ చైర్మన్ ఎండి రాజు, పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిఐగా స్వామి నాయుడు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- కె.కోటపాడు: స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో నూతన సిఐగా స్వామి నాయుడు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన తాతారావుకు విజిలెన్స్ డిఎస్పీగా ప్రమోషన్ రావటంతో ఆయన విశాఖకు బదిలీపై వెళ్లిపోయారు. నూతనంగా జాయిన్ అయిన సిఐ స్వామి నాయుడును ఏ కోడూరు, దేవరాపల్లి, చీడికాడ, మాడుగుల ఎస్ఐలు కలిసి అభినందనలు తెలియజేశారు.

ఎస్ఐగా రమేష్‌బాబు...

ప్రజాశక్తి- కశింకోట : కశింకోట పోలీసు స్టేషన్ ఎస్ఐగా రమేష్ బాబు శుక్రవారం సీఐ కె.వినోద్‌బాబు ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. రమేష్ శ్రీకాకుళం నుంచి కశింకోటకు బదిలీపై వచ్చారు.

ఉత్తమ ఆర్టిస్టుకు అభినందనలు

ప్రజాశక్తి -మునగపాక : 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 21న పోర్ట్ స్టేడియంలో జరిపిన జిల్లా "పర్యావరణ పరిరక్షణ" డ్రాయింగ్ పోటీలలో ఉత్తమ ఆర్టిస్టుగా గెలుపొందిన స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన కనితి చిన్ని లక్ష్మి గణేష్‌ను శుక్రవారం గామస్తులు అభినందించారు. గతంలో కూడా చిన్నిలక్ష్మి రాష్ట్ర స్థాయి డ్రాయింగ్ పోటీలలో పలు బహుమతులను అందుకున్నాడు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

ప్రజాశక్తి- సబ్బవరం : కన్సర్న్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పీకే జోష్ ఆధ్వర్యంలో మండలంలోని ఆరిపాక జడ్పీ హైస్కూల్ విద్యార్థులు 70 మందికి రూ.40వేలు విలువగల స్కూల్ బ్యాగులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎంఎన్ మల్లేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అక్కులమ్మ తల్లి తీర్థ మహోత్సవం

ప్రజాశక్తి - పరవాడ : పరవాడ సినిమా హాల్ జంక్షన్‌లో ఉన్న అక్కులమ్మ తల్లి తీర్థ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, పరవాడ సర్పంచ్ సిరపరపు అప్పల నాయుడు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల అధ్యక్షులు కోన రామారావు, మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు ఎస్ఎస్ నాయుడు, సిరపరపు రాజేష్, వర్రి హరి తదితరులు పాల్గొన్నారు.

రూ.1.75 లక్షల విలువైన మద్యం పట్టివేత

ప్రజాశక్తి-అనకాపల్లి

అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు లక్షా 75 వేల రూపాయల విలువచేసే మద్యాన్ని పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ, సెబ్ జాయింట్ డైరెక్టర్ బి.విజయ భాస్కర్ ఆదేశాలతో స్థానిక మిర్యాల కాలనీ, 3వ వీధి వద్ద అక్రమంగా మద్యం బాటిళ్లు నిల్వ ఉంచిన ఇంటిపై అనకాపల్లి సెబ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.అనిల్ కుమార్ తమ సిబ్బందితో దాడి చేశారు. అక్కడున్న 909 మద్యం బాటిళు (క్వార్టర్ బాటిళ్లు-719, బీర్ బాటిళ్లు-179, ఫుల్ బాటిళు-11) స్వాధీనం చేసుకున్నారు. సుమారు దీని విలువ రూ.1,75,000 ఉంటుంది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు అనిల్ కుమార్ తెలియజేశారు. ఈ దాడిలో సెబ్ పోలీసు సిబ్బంది ఎస్సై శ్రీనివాస్, జయంతి, ప్రసన్న, సత్తిబాబు, వెంకటేష్, శకుంతల పాల్గొన్నారు.

సాగర్ సిమెంట్ ఆధ్వర్యాన రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-అనకాపల్లి

కసింకోట మండలం బయ్యవరం సాగర్ సిమెంట్, రెడ్ క్రాస్ సొసైటీ, యాక్సెప్ట్ బృందం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం, ఉచిత నేత్ర శిబిరం నిర్వహించారు. సాగర్ సిమెంట్ 43వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది పాల్గొనగా 57 మంది రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాగర్ సిమెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎంఎస్‌వికె.బాలాజీ, హెచ్ఆర్ పాండురంగారావు, నారాయణరావు, సాగర్ సిమెంట్ మేనేజర్ మురళి పాల్గొన్నారు. యాక్సెప్ట్ ప్రతినిధి జి.దిల్లేశ్వరి రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు.

ఆదిరెడ్డిపాలెంలో...

సబ్బవరం : మండలంలోని ఆదిరెడ్డిపాలెం గ్రామం హెల్త్ క్లినిక్ వద్ద శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో కోటాన మోహన్ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. దీనిని సబ్బవరం ఎంపీటీసీ - 2 బైలిపూడి దేముడుబాబు ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఆయన కోరారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బైలపూడి సత్యం, సబ్బవరపు సత్యనారాయణ, జి నాగేంద్ర, ఎస్ తేజ, కోటాను గౌరీ, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

కాటాల వద్దే ఎండిపోతున్న చెరుకు

తరలింపునకు చర్యలు చేపట్టాలని రైతులు వేడుకోలు



కాటా వద్ద బండ్లుతో ఉన్న చెరుకు

ప్రజాశక్తి-కె.కోటపాడు

మండలంలోని నాలుగు చెరుకు కాటాల్లో రోజుల తరబడి చెరుకును తరలించకుండా ఉంచడంతో అది ఎండిపోతుంది. చోడవరం మండలం గోవాడ చక్కెర కర్మాగారం పరిధిలో గుల్లేపల్లి, సూరెడ్డిపాలెం, మేడచర్ల, ఏ భీమవరం తదితర ప్రాంతాల్లో చెరకు కాటాలు ఉన్నాయి. సుగర్ ఫ్యాక్టరీలో తరచూ మరమ్మతులు చోటు చేసుకోవడంతో పాటు చెరుకు తరలించేందుకు అందుబాటులో తగినన్ని లారీలు లేకపోవడంతో కాటాల వద్దే చెరుకు ఉండిపోతుంది. దీంతో అది ఎండిపోవడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో రైతులు సమీపంలోని బెల్లం క్రషర్లకు ఎంతో కొంతకు అమ్ముకుంటున్నారు. చెరకు తరలింపులో ఆలస్యం గురించి మేడిచర్ల చెరకు కాట కాంట్రాక్టర్ బొడ్డు తాతయ్య బాబును వివరణ కోరగా చెరుకు తరలించినప్పుడు విద్యుత్తు లైన్ల అడ్డుగా ఉన్నాయని తగినంత చెరుకు లేక గిట్టుబాటు కావడం లేదని తెలిపారు. ఆదివారం నుండి చెరుకు తరలింపుకు ప్రయత్నం చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేత

ప్రజాశక్తి వార్తలకు అటవీశాఖ అధికారుల స్పందన

ప్రజాశక్తి-రాంబిల్లి : మండలంలోని వెంకయ్యపాలెం గ్రామంలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేసి అటవీశాఖ భూముల్లో రోడ్డు నిర్మాణంపై ప్రజాశక్తిలో శుక్రవారం ప్రచురించిన వార్తకు అటవీశాఖ అధికారులు స్పందించారు. శుక్రవారం ఎలమంచిలి అటవీశాఖ రేంజ్ అధికారి వచ్చి హెచ్చరించడంతో రోడ్డు నిర్మాణ పనులను నిలిపివేశారు. సిఆర్‌జెడ్ పరిధిలో ఉన్న అటవీశాఖ భూమిలో భవనాలు, రోడ్లు నిర్మించడం చట్ట విరుద్ధమని ఫారెస్ట్ అధికారులు హెచ్చరించారు. తమశాఖ అనుమతి లేకుండా రోడ్లు వేస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఇళ్ల స్థలాల ముసుగులో కొండలు చదును చేస్తున్న జేసీబీలు రెండు ఫారెస్ట్ అధికారుల హెచ్చరికతో వెనుదిరిగిపోయాయి. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయకపోవడం కొసమెరుపు. చదును చేసే ప్రదేశాన్ని రెవిన్యూ అధికారులు సందర్శించకపోవడం దురదృష్టకరమని స్థానికులు పేర్కొన్నారు.

ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత రాష్ట్రపతికి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పోస్ట్ కార్డులు రాశారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో వాటిని ప్రదర్శించారు. కార్యక్రమంలో సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వి.తిరుపతిరావు, రాష్ట్ర అధ్యక్షులు కోరాబు సత్యనారాయణ, విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.కోటేశ్వరరావు, ఆర్.సత్యారావు, జిల్లా కోశాధికారి కె.జానకిరాజు, రాష్ట్ర కోశాధికారి డాక్టర్ ఎస్.గీత, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిముడు చిన్నంనాయుడు, జివిఆర్.మూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ యు.బొంజుబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఓటమిని ముందే అంగీకరించిన జగన్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : అధికారం కోల్పోతామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుగానే అంగీకరించారని టిడిపి మాజీ ఎమ్మెల్యే, పార్టీ దక్షిణ ఇన్‌చార్జ్ గండి బాబ్జీ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ 2021లో ఆడిన మాటలకూ, నేడు ఆడుతున్న మాటలకూ చాలా వ్యత్యాసముందన్నారు.

ఆంజనేయస్వామికి మలసాల పూజలు

ప్రజాశక్తి- కశింకోట : కశింకోట మండలం, గొబ్బూరు పాలెం గ్రామంలోని శ్రీఅభయఆంజనేయ స్వామివారిని, శ్రీదుర్గాలమ్మ అమ్మవారిని వైసిపి అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరతకుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆయన వెంట గబ్బురుపాలెం గ్రామ పెద్దలు, వైసిపి నాయకులు ఉన్నారు.

మసీదును సందర్శించిన భరత్ కుమార్

ప్రజాశక్తి -అనకాపల్లి : అనకాపల్లి శారద నగర్‌లో గల మసీదును శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ సందర్శించి ముస్లిం సోదరులతో పరిచయ వేదికలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు నిర్వాహకులు, ఆర్ఇసిఎస్ మాజీ ఎండి దావూద్ అలీ, కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడే గవరపాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

ప్రజాశక్తి- అనకాపల్లి : ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన గవరపాలెం శ్రీగౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష అప్పారావు నాయుడు తెలియజేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉత్సవం సందర్భంగా 27 స్టేజ్ ప్రోగ్రాములు, బండ్ల వేషాలు, జానపద కళాకారులతో నృత్య ప్రదర్శన, కలకత్తా వారి ట్రిక్ లైటింగ్, విద్యుత్ అలంకరణ, వివిధ రాష్ట్రానికి చెందిన కళాకారులచే నేల వేషాలు, మందు గుండు సీతారామయ్యగారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సెంట్రల్ వద్ద బాణా సంచి విన్యాసాలు, పలు స్వచ్ఛంద సంఘాల సహకారంతో ఉచిత ప్రసాదం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.

కొణతాలను కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-అనకాపల్లి : మాజీ మంత్రి కొణతాల రామకృష్ణను జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు, నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు, త్వరలో అనకాపల్లిలో జరగబోయే పవన్ కళ్యాణ్ బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. అనకాపల్లి, కశింకోట మండలం కమిటీ సభ్యులు గంజి సత్యరావు, పల్లెల గణేష్, బుదిరెడ్డి చిన్న, గంట గోవింద, సాదుబాబు, పట్టణం నాయకులు రామకృష్ణను కలిసిన వారిలో ఉన్నారు.

శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో నిర్మితమవుతున్న శ్రీకృష్ణుడు ఆలయ నిర్మాణం కోసం కె.రామ లింగ రాజు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ కంపెనీ ఎండీ బి.శేషగిరరావు ఉరూ.1,01,116 విరాళంగా ఆన్లైన్ ద్వారా అందజేశారు. యాదవ కాలనీకు చెందిన యలమంచిలి నాగరాజు చిరకాలంగా అదే కంపెనీలో సైట్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. అతనితో ఉన్న మంచి పరిచయంతో నాగరాజు అభ్యర్థన మేరకు శేషగిరిరావు విరాళం అందించారు. కంపెనీ యాజమన్యానికి శ్రీకృష్ణ ఆలయ నిర్మాణ కమిటీ ప్రత్యేక దన్యవాదాలు తెలిపింది.



కాలువపై వేసిన పలకలు

చీడికాడలో డ్రెయినేజీలు అస్తవ్యస్తం

- పూడికపోయిన కాలువలు - ఎక్కడికక్కడ నిలిచిన మురుగునీరు



డ్రెయినేజీలో నిలిచిన మురుగునీరు

ప్రజాశక్తి -చీడికాడ:మండల కేంద్రంలోని బీసీ కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. డ్రెయినేజిలో పూడిక పూడిక పోవడతో మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచి పోతోంది. దీంతో, డ్రైనేజీ నుంచి దుర్గంధం వెలువడుతుండటంతో ఇబ్బందులకు గురవుతున్నామనికాలనీవాసులు తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా మూసుకు పోవడంతో వాడుకనీరు నిలువ ఉండటంతో కలుప మొక్కలు, గడ్డి విపరీతంగా పెరిగిపోతుంది. వీటిలో చిన్నచిన్న పాములు, విష జంతువులు చేరడంతో పాటు దోమలు చేరుతున్నాయి. పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు తెలియ జేసినప్పటికీ కనీసం పట్టించుకోలేదని కాలనీవాసులు విలేకరుల ముందు వాపోయారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కాలనీలో ఇంటింటికి వచ్చి పథకాలు డబ్బులు వచ్చాయా లేదా అని అడుగుతున్నారు తప్ప సమస్యలపై కనీసం పట్టించుకోలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ స్పందించి డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.



పేరుకుపోయిన మొక్కలు

కాలువపై పలకలు.. రోడ్డుపై నీరు!

ప్రజాశక్తి-కోటవురట్ల: మండల కేంద్రంలో తహాసిల్దారు కార్యాలయం నుంచి ఆర్అండ్బి రోడ్డు పక్కన ఇటీవల గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య అధికారులు ఐదు లక్షల నిధులతో కాలువ నిర్మాణం చేపట్టారు. కానీ వర్షపు నీరు కాలువలోకి వెళ్లేందుకు వీలు లేకుండా సమీపంలోని దుకాణ సముదాయ యజమానులు కాలువపై రాకపోకలు సాగించేందుకు పూర్తిగా మూసివేశారు. దీంతో వర్షపు నీరు కాలువలోకి వెళ్లేందుకు వీలు లేకుండా రోడ్డు పై ప్రవహిస్తుందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. కాలువులపై ఇష్టారాజ్యంగా పలకలు ఏర్పాటు చేసుకుంటున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు.వర్షపు నీరు రోడ్లపై ప్రవహించకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు.

హక్కులను కాలరాయడం తగదు

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్ :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని పాఠ్య పుస్తకాలలో ముద్రించాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు శుక్రవారం కోరారు. అబీద్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో హక్కులు, చట్టాలను, మహిళలకు సమానత్వం, అణగారిన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సమన్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ విధంగా రాజ్యాంగాన్ని పొందుపరిచిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. ఆయన ఆశయాలను ఆలోచన విధానాన్ని పాఠ్యపుస్తకాలలో పొందుపరచాలని కోరారు. రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించడం సరికాదని హితవు పలికారు. రాజ్యాంగ హక్కులను రాజకీయ పార్టీలకు అనుకూలంగా మలుచుకోవడం రాజ్యాంగ వ్యతిరేకమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాజ్యాంగ స్ఫూర్తిని చరిత్రను పాఠ్యపుస్తకాలలో ముద్రించాలని ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు కోరారు. కార్యక్రమంలో రెల్లి హక్కుల పోరాట సమితి నాయకులు పాపారావు నేతల నానాజీ, పాల్గొన్నారు.



అంబేద్కర్కు నివాళి అర్పిస్తున్న నాయకులు



దాతలకు ప్రశంసాపత్రాలు ఇస్తున్న నిర్వాహకులు

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:స్థానిక వాసవి కళ్యాణ మండపంలో రిపబ్లిక్ డే సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బెటాలియన్ ఫోర్స్ రక్తదానం చేశారు. రక్తదాన శిబిరంలో సుమారు 60 మంది రక్తాన్ని దానం చేశారు. అనంతరం ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వెలగ నారాయణరావు ప్రెసిడెంట్ మహేష్, సెక్రటరీ శ్రీనివాసరావు, జేవి రాజకుమార్, హరి, కిరణ్, పెనుగొండ రమేష్, ఊడ రాయుడు పాల్గొన్నారు.



ఫ్రిజ్ అందజేస్తున్న ఎంపిపి సత్యనారాయణ

పిహెచ్సికి ఫ్రిజ్ వితరణ

ప్రజాశక్తి-మాకవరపాలెం:మాకవరపాలెం పిహెచ్సికి ఎంపిపి రుత్తల సత్యనారాయణ ఫ్రిజ్ను వితరణగా అందజేశారు. పిహెచ్సిలో ల్యాబ్ విభాగంలో మందులు ఉంచడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎంపిపి రూ.20 వేల విలువ చేసే ఫ్రిజ్ను శుక్రవారం వైద్యాధికారి సీతారామలక్ష్మికి అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, వైస్ ఎంపిపి రాజారావు, సిహెచ్ అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న జివిఎంసి మూడో వార్డు బోయివీధికి చెందిన కె నూకరాజుకు వైద్య ఖర్చులకు కలి గొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కె శ్రీరామచంద్రమూర్తి శుక్రవారం రూ.1000 ఆర్థికసాయాన్ని బాధితుడు తల్లికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, తదతరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి వద్దా..

ప్రచార ఆర్భాటమే..

ప్రజాశక్తి -కోటవురట్ల:పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటంలా ఉంది నాయకుల తీరు. మండలంలో రాజకీయ నాయకుల తీరు పట్ల పలువురు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. ప్రధానంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద రాజకీయ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల పట్ల పిల్లికి చెలగాటం ఎలకకు ప్రాణ సంకటం అన్న చందంగా ఉందంటూ రోగులు సహా పలు సంఘాల నాయకులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వివిధ వ్యాధులతో హాస్పటల్ కు వచ్చే రోగులు ఈ కటౌట్లు చూసి అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఏర్పాటు చేసిన కటౌట్లు రోడ్డు మార్జిన్కు దగ్గర్లో ఉండటంతో హాస్పటల్ నుండి బయటకు వచ్చే సమయంలో ప్రధాన రహదారిపై వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇదే పరిస్థితి పలు కార్యాలయాల వద్ద ఉండటంతో వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి కార్యాలయాల వద్ద హాస్పిటల్ వద్ద ఏర్పాటుచేసిన కటౌట్లు తొలగించి ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని పలు సంఘాల నాయకులు ప్రజలు కోరుకుంటున్నారు.



ఆసుపత్రి ముఖద్వారం వద్ద ఏర్పాటు చేసిన కటౌట్లు

మహిళపై జనసేన కార్యకర్తల దాడి

ప్రజాశక్తి -కొత్తకోట:మహిళ పై జనసేన కార్య కర్తలు దాడి చేయడంతో మహిళకు స్వల్ప గాయాలైన సంఘటన రావికమతం మండలం కొత్తకోటలో శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. బాధిత మహిళ, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.... కొత్తకోట గ్రామంలో స్థానిక మిలట్రీ కాలనీలో చోడవరం జనసేన పార్టీ ఇన్ చార్జ్ పివిఎస్ఎన్ రాజు ఇంటి ఎదురుగా కంచుమూర్తి గాంధీ, బాబురావు, శరకాపు అప్పారావు, రాజబాబు తదితరులు నివాసం ఉంటు న్నారు. వీరికి వాడుక నీరు పోవడానికి సిసి కాలవలు లేకపోవడంతో పివిఎస్ఎన్ రాజు ఇంటి ఎదురుగా ఉన్న కాలవకు పైపులు అమర్చు కుంటుండగా జనసేన కార్యకర్తలు లోట్ల శివ, చింతల కిషోర్, కొన రమణ తదితరులు అడ్డుకోవడంతో పాటు కంచుమూర్తి గాంధీ తల్లి సత్యవతి పై దాడి చేసినట్టు వారు తెలిపారు. ఈ సంఘటన పై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిపారు.



గాయపడిన మహిళ



అభినందిస్తున్న అధికారులు, నాయకులు

'ఆడుదాం ఆంధ్రా' విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-కోటవురట్ల:రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో నియోజకవర్గ స్థాయిలో కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామానికి చెందిన వాలీబాల్ జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఆటగాళ్లను ఎంపీడీవో కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు ప్రత్యేక షీల్డ్ అందజేసి అభినందనలు తెలియజేశారు. క్రీడల పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు సూర్యారావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -జి.మాడుగుల: ఇటీవల కడపలో రాష్ట్రస్థాయి చైన్ స్క్వేర్ పోటీల్లో బొయితిలి పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు బి, చంటిబాబు, తవుడు బాబు ప్రతిభ చాటారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాల్గొన్న విద్యార్థులకు శుక్రవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అప్పలకొండ ప్రశంస పత్రం అందజేసి అభినందించారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు


చోడవరంలో...

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

జిల్లాలోని పలు చోట్ల గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆయా ప్రాంతాల్లోని కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఎగురవేవారు.

అనకాపల్లి : స్థానిక టిడిపి పార్లమెంటరీ కార్యాలయం వద్ద టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యాన గణతంత్ర వేబుకలు జరిగాయి. జీవీఎంసీ 80వ వార్డు కొత్తూరు నర్సింగరావుపేటలో నాచురల్ జిమ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ బివికె జగన్నాథరావు, డైట్ కళాశాలలో కరస్పాండెంట్ దాడి రత్నాకర్, తుమ్మపాల పంచాయితీ కార్యాలయం వద్ద ఏపిఐడబ్ల్యుఏ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, సర్పంచ్ పెంటయ్య నాయుడు, స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ గల్లా జయబాబు, జీవీఎంసీకార్యాలయంలో జోనల్ కమిషనర్ వెంకటరమణ, జనసేన కార్యాలయం వద్ద పరుచూరి భాస్కరరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి.

కశింకోట : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయడు, వైస్ ఎంపీపీ పెంట కోట జ్యోతి శ్రీనివాసరావు, ఎంపిడిఓ రవి కుమార్, పోలీస్ స్టేషన్‌లో సిఐ వినోద్ బాబు యస్ఐ రమేష్ బాబు, తహశీల్దారు కార్యాలయంలో ఇన్‌చార్జీ తహశీల్దారు సురేష్ నాయడు, పంచాయితీ వద్ద కార్యదర్శి రమేష్ ఆధ్వర్యాన గణతంత్ర వేడుకలు జరిగాయి. సెయింట్ జాన్స్ పాఠశాలలో కరస్పాండెంట్ బత్తుల అనురాధ, ప్రిన్సిపల్ రూప నంద, బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎంఆర్వి.అప్పారావు పతాకావిష్కరణ చేశారు.

దేవరాపల్లి : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, జడ్పీటీసి కర్రి సత్యం, తహశీల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ ఎం.లక్ష్మి, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, పీహెచ్సీ వద్ద వైద్యాధికారి మేఘన, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ డి నాగేంద్ర జెండా ఆవిష్కరణ చేసి వందనం స్వీకరించారు.

మునగపాక : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇన్చార్జి ఎంపిడిఓ ప్రసాద్ కుమార్ జాతీయ ప్రతాకాన్ని ఆవిష్కరించారు. ప్రియదర్శిని పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పీటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, ఇన్చార్జ్ తహసిల్దార్ వినయ్ కుమార్, ఏఎస్ఐ మన్మథరావు పాల్గొన్నారు.

పరవాడ : మండల ఎంపిడిఒ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్, ఎంపీడీఓ హేమసుందరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి కనకారావు జెండా ఎగరవేశారు. జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, పాల్గొన్నారు. స్థానిక సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో స్వాతంత్ర్య పోరాట యోధులు వేషధారణతో, దేశభక్తి గీతాలతో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి, సీఈఓ కె. నిశాంత్ పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ


పరవాడలో..

డి.లక్ష్మీనారాయణ, తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.సత్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి రమేష్ నాయుడు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దెడ్డము ప్రసాదరావు, దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ప్రొఫెసర్ డి సూర్యప్రకాశరావు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

చోడవరం : స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ తిరుమల బాబు, ఎంపీడీవో శ్యామ్ సుందర్, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యాలయం వద్ద ఈవో నారాయణరావు జెండాలను ఆవిష్కరించారు. ప్రైవేటు, ప్రభుత్వ విద్యా సంస్థల్లోనూ గణతంత్ర వేడుకలు జరిగాయి. స్థానిక అంబేద్కర్ భవనం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ట్రస్టు చైర్మన్ నడుపూరి సన్యాసిరావు, కార్యదర్శి యర్రంశెట్టి వర ప్రసాద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భవనంపై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కె.కోటపాడు : స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద


రోలుగుంటలో..

ఎంపీడీవో ప్రసాద్, తహసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ రమేష్ బాబు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ బంగారి వెంకటేశ్వరరావు, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ స్వామి నాయుడు , పలు పాఠశాలల్లో హెచ్ఎంలు జాతీయ జెండాలను ఎగురవేశారు.

వడ్డాది:బుచ్చయ్యపేట మండలం వడ్డాది, లోపూడి, పొట్టిదొరపాలెం, కోమళ్లపూడి సచివాలయాల పరిధిలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు సాయం రమేష్, సర్పంచ్ మెరుగు కుమారి బాబూరావు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ వై శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ బుచ్చిరాజు జెండా ఆవిష్కకరణ చేశారు. ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఎన్‌సిసి బృందం కవాతు చేశారు. ఏపీఐఐసీ వన్ స్టాప్ జోనల్ కార్యాలయం ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

-కోటవురట్ల:మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



మాకవరపాలెంలో అవంతి కాలేజీలో..

తహసిల్దార్ కార్యాలయం వద్ద జానకమ్మ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు పాల్గొన్నారు. స్థానిక ఎస్సై రమణయ్య పోలీస్ స్టేషన్ వద్ద జెండాను ఆవిష్కరించారు. పలు గ్రామాల్లోని సచివాలయాల వద్ద అధికారులు, పాఠశాలల వద్ద ఉపాధ్యాయులు జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ సోమశేఖర్, ఎంఈఓ రామారావు, ఈఓపిఆర్డి బానోజీరావు, ఆర్ఐ ఉర్ధవరావు, ఎంపీటీసీ సభ్యులు సూర్యారావు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఫోటో: డిగ్రీ కళాశాలలో జెండాను ఎగురవేస్తున్న కళాశాల ప్రిన్సిపల్, హాజరైన విద్యార్థులు.


నర్సీపట్నంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్‌డిఒ జయరాం

మాడుగుల : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సివిఎస్ఎస్ శాస్త్రి జాతీయ జెండాను ఎగురవేశారు. దేశభక్తి గేయాల పోటీలలో విజేతలకు బహుమతులను ప్రిన్సిపల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.జయలక్ష్మి, అధ్యాపకులు పులవర్తి పైడిరాజు, బి.రాజు, జె.షర్మిలశ్రీ, ఎన్ సులోచన, ఆర్వి రమణమూర్తి, నారాయణ, నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, ప్రసాదరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.రామ్ కుమార్ పాల్గొన్నారు.

మాకవరపాలెం:మండలంలోని కొండలఅగ్రహారం గ్రామంలో సన్‌షైన్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు విన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, పంచాయతీ కార్యదర్శి హైమ, వైసిపి మాజీ సర్పంచ్ చిటికెల రమణ, సూపర్ సర్పంచ్ రమణ, వైసిపి నాయకులు ఈశ్వరరావు, రాజు పాల్గొన్నారు.

కొండల అగ్రహారం సచివాలయం వద్ద గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలిరెడ్డి రమణ, మాజీ సర్పంచ్ చిటికెల రమణ, వైసిపి నాయకులు ఈశ్వరరావు పాల్గొన్నారు.


మాడుగులలో సెల్యూట్ చేస్తున్న విద్యార్థులు

మాకవరపాలెం:స్థానిక అవంతి కళాశాలలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.మోహన్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విశాఖ పట్నం 13వ ఎన్‌సిసి అవంతి విభాగం నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, స్వాతంత్ర పోరాటంలో ఎంతో మంది ప్రాణత్యాగాలు చేశారన్నారు.పాలనా నియామాలతో రూపొందించిన రాజ్యాంగం 26 జనవరి 1950 రోజున ఆమోదించి ఆచరణలోకి తీసుకువచ్చారన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశమని, ప్రజలు చేత ఎన్నుకైన నాయకులు పాలన చేస్తారని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.ప్రసాదరావు మాట్లాడుతూ, రాజ్యాంగంలో రూపొందించిన హక్కులతో పాటు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని కోరారు. డాక్టర్ గోవింద్, బేసిక్ సైన్సెస్ శాఖాధిపతి డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేరిన వారిని గుర్తించి నివాళ్లు అర్పించాలని కోరారు. ఈ వేడుకల్లో వివిధ శాఖల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, ఏఓ డానియల్‌రాజు పాల్గొన్నారు.

గొలుగొండ:మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జ్ తహశీల్దార్ ఆనందరావు, ఎంపిడిఒ కార్యాలయం వద్ద డేవిడ్‌రాజు, పోలీస్ స్టేషన్లో ఎస్సైలు నారాయణరావు, ఉపేంద్ర, కేడీపేట అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ రమణలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలో సచివాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు. అలాగే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పాయకరావుపేట:స్థానిక వైజంక్షన్ వద్ద అనకాపల్లి జిల్లా ప్రచారం పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా భవాని శ్రీను, పిఎసిఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ కన్నా, వార్డు మెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.

కొత్తకోట:తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ మహేశ్వరరావు, కొత్తకోట సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ అప్పలనా యుడు, రావికమతం పోలీస్ స్టేషన్లో ఎస్సై ధనుంజయ నాయుడు, మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ వెంకన్న బాబు, కొత్తకోట గాంధీ విగ్రహం వద్ద ప్రగతి యూత్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ కోట నీలవేణి గోవిందరావు,జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఎస్ఐ లక్ష్మణరావు, సర్పంచ్ కొన లోవరాజు, డిసిఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ్, తలారి ఆదిమూర్తి, శీలం శంకరరావు తదితరులు పాల్గొన్నారు..

రోలుగుంట: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ విజయకుమార్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.వరహాలు జెండాను ఆవిష్కరించారు. పిహెచ్‌సిలో డాక్టర్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. స్థానిక విజ్ఞాన్ పాఠశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి.

నర్సీపట్నం టౌన్ : సబ్ కలెక్టర్, ఎంఆర్ఓ, మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆర్డిఓ హెచ్ వి.జయరాం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్లో రీ సర్వే పూర్తి చేసామని, దళితులకు రైతులకు పట్టాలు అందించడం జరిగిందని తెలిపారు. లక్ష సర్వే రాళ్ళు పాతామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు.

నక్కపల్లి:తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అంబేద్కర్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, పాఠశాలల వద్ద హెచ్ఎం లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.


గొలుగొండలో..